


# కరపత్రం

SINCE 2014

శుక్రవారం ఏప్రిల్ 11 2025 | సంపుటి :0 | సంచిక :179 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4

# దేశ భవిష్యత్తు తరగతి గదిలో ఉంది: సీఎం రేవంత్‌రెడ్డి

**పోలీసులకు యంగ్ ఇండియా స్కూల్ అత్యంత ముఖ్యమైందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.**

- యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రారంభం
- మంచిరేవుల, రంగారెడ్డి జిల్లాలో ప్రారంభించారు.
- పోలీసుల కోసం ఈ స్కూల్ అత్యంత ముఖ్యమైందని పేర్కొన్నారు.
- స్పష్టమైన ఆలోచనతో పని
- పోలీసు శాఖపై తనకు స్పష్టమైన దృష్టికోణం ఉందన్నారు.
- ఉపాధి, విద్య అనేవే తన బ్రాండ్ అని స్పష్టం.



హైదరాబాద్: పోలీసులకు యంగ్ ఇండియా స్కూల్ అత్యంత ముఖ్యమైందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా మంచిరేవులలో ఆయన యంగ్ ఇండియా పోలీసు స్కూల్‌ను ప్రారంభించి మాట్లాడారు. పోలీసు శాఖపై తనకు స్పష్టమైన ఆలోచన ఉందన్నారు. దేశంలో ఉన్న గొప్ప వర్సిటీలు నెహ్రూ స్థాపించినవేనని చెప్పారు. “16 నెలలైనా బ్రాండ్ ఎందుకు సృష్టించుకోలేదని నన్ను కొందరు అడుగుతున్నారు. యంగ్ ఇండియాలో చదువు, ఉపాధే నా బ్రాండ్. కొందరు ఉద్యమ నేతలం, తెలంగాణ ప్రదాతలమని అనుకుంటున్నారు. దేశానికే దార్శనికుడు పీవీ నరసింహారావు. యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని స్థాపించాం. దేశ భవిష్యత్తు తరగతి గదిలో ఉంది. కేజీ టు పీజీ వరకు నిధుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు రావు. యంగ్ఇండియా పోలీస్ స్కూల్‌కు రూ.100 కోట్లతో కార్పస్ ఫండ్‌ను సమకూర్చుకోవాలి. నిధుల విషయంలో ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి” అని రేవంత్‌రెడ్డి తెలిపారు.



## కంచ గచ్చిబౌలి భూములపై కేంద్ర కమిటీకి తెలంగాణ ప్రభుత్వం నివేదిక

నగరంలోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం లో పర్యావరణ, అటవీ శాఖల కేంద్ర సాధికారిక కమిటీతో తెలంగాణ ప్రభుత్వ అధికారుల భేటీ ముగిసింది. కంచ గచ్చిబౌలి భూములపై రాష్ట్ర ప్రభుత్వం కమిటీకి నివేదిక సమర్పించింది.

2లో

## బోడ బాజీ అమ్మకి నా వందనం.. కేటీఆర్ ఎమోషన్



2లో

## సమాచార లోపం వల్లే బీసీ దీక్షకు రాహుల్ గాంధీ రాలేదు: ఎంపీ చామల

- హరీశ్ రావు విష ప్రచారం చేస్తున్నారని విమర్శ.
- కాంగ్రెస్ పాలనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు.
- రాహుల్ గాంధీ ఏఐసీసీ సమావేశాల్లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పాలనను ప్రశంసించారని అన్నారు.



2లో

## విద్యార్థులతో కలిసి ఫుట్ బాల్ ఆడిన సీఎం



2లో

## తిరుమలలో రెండు రోజుల పాటు

### 'తుంబురతీర్థ ముక్కోటి'.. తితిదే విస్తృత ఏర్పాట్లు

- తితిదే విస్తృత ఏర్పాట్లు చేసింది.
- భక్తులను పాపవినాశనం నుంచి తిరుమలకు అనుమతించనున్నారు.
- ఉదయం 5 గంటల నుండి 10 గంటల వరకు మాత్రమే అనుమతి.
- ప్రైవేట్ వాహనాలకు అనుమతి లేదు - RTC బస్సులు వాడాలని సూచన.
- పాపవినాశనం వద్ద భక్తులకు అన్నప్రసాదం, తాగునీరు, మజ్జిగ అందుబాటులో ఉంటాయి.
- వృద్ధులు, గుండె, శ్వాస సంబంధిత సమస్యలున్నవారికి అనుమతి లేదు.



2లో

తిరుమల: కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారి సన్నిధి తిరుమలలో ఏప్రిల్ 11, 12 తేదీల్లో (రెండు రోజుల పాటు) 'తుంబురతీర్థ ముక్కోటి' జరగనుంది. ఇందుకు తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) విస్తృత ఏర్పాట్లు చేసింది. తుంబురతీర్థ ముక్కోటికి వచ్చే భక్తులను పాపవినాశనం నుంచి తిరుమలకు అనుమతించనున్నట్లు అటవీ శాఖ అధికారులు వెల్లడించారు. ఉదయం 5 గంటల నుంచి 10 గంటల వరకు మాత్రమే భక్తులను అనుమతిస్తామని అధికారులు తెలిపారు.
భక్తులు అధిక సంఖ్యలో వచ్చేందుకు అవకాశం ఉన్నందున తిరుమల-పాపవినాశనం మార్గంలో ప్రైవేటు వాహనాలకు అనుమతి నిలిపివేశామని తితిదే అధికారులు తెలిపారు.

## చల్లబడిన వాతావరణం..

### హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వర్షం



నగరంలో పలు చోట్ల వర్షం కురుస్తోంది. ఉదయం నుంచే వాతావరణం చల్లబడగా.. తాజాగా వర్షం మొదలైంది.

హైదరాబాద్: నగరంలో పలు చోట్ల వర్షం కురుస్తోంది. ఉదయం నుంచే వాతావరణం చల్లబడగా.. తాజాగా వర్షం మొదలైంది. మియాపూర్, గచ్చిబౌలి ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. మేడ్చల్, గగిల్లాపూర్ తదితర ప్రాంతాల్లో చిరు జల్లులు పడుతున్నాయి. ఎస్ఆర్ నగర్, పంజాగుట్ట, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ పరిసర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రోడ్లు జలమయం అయ్యాయి.

2లో

## కంచ గచ్చిబౌలి భూములు హెచ్‌సీయూవే.. సీసీఎల్‌ఏకు 2012లోనే కలెక్టర్ లేఖ: హరీశ్‌రావు

- అరుదైన పక్షులు, వన్యప్రాణులు ఉన్న ప్రాంతాన్ని రక్షించాల్సింది ప్రభుత్వమే కానీ అది భక్షిస్తోంది.
- ఈ భూములు హెచ్‌సీయూకే చెందాయని 2012లో కలెక్టర్ సీసీఎల్ఏకి లేఖ రాశారు.
- ఈ భూములను తాకట్టు పెట్టి రూ.10వేల కోట్లు రుణం తెచ్చారు - మధ్యవర్తికి రూ.170 కోట్లు లంచం ఇచ్చారు.



హైదరాబాద్: కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని పరిశీలించేందుకు పర్యావరణ, అటవీ శాఖల కేంద్ర సాధికారిక కమిటీ హెచ్‌సీయూను సందర్శించింది. క్షేత్రస్థాయిలో పరిశీలన చేసింది. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు నేతృత్వంలోని బృందం కమిటీతో భేటీ అయింది. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో డాక్యుమెంట్లు, విజువల్స్‌తో కూడిన నివేదికను భారాస బృందం.. కమిటీకి అందించింది.

2లో

## నల్లమల్ల అడవుల్లో..

రేపట్నుంచి తెలంగాణ అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం..



2లో

కరపత్రం
తెలుగు దిన పత్రిక
శుక్రవారం ఏప్రిల్ 11 2025

# “బాపు”లకు సోఫా .. “భీం” కు కుర్చీ

# జై బాపు జై భీం నినాదం ఉట్టి ఆడంబరమేనా!

శివ పసాద్, మేనేజింగ్ ఎడిటర్

- కాంగ్రెస్ కొత్తగా ఇచ్చిన జై బాపు జై భీం నినాదం ఫలిస్తుందా!
- అంబేద్కర్ వాదులకు నాయకత్వ బాధ్యత లభిస్తుందా!
- మొన్న ఏప్రిల్ 9వ తారీఖున గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్ లోని దివంగత మహాత్మా గాంధీ సబర్మతి ఆశ్రమంలో కాంగ్రెస్ అధినాయకత్వం ఒక సమావేశము, ప్రెస్ మీట్ నిర్వహించింది.
- ప్రెస్ మీట్ సరే అసలు జరిగిందేమిటి?




ఈ సమావేశంలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ మల్లికార్జున ఖర్గే తోపాటు కాంగ్రెస్ పార్టీ అధినేత్రి శ్రీమతి సోనియా గాంధీ, భారత పార్లమెంటు ప్రతిపక్ష నాయకుడు శ్రీ రాహుల్ గాంధీ కూడా పాల్గొన్నారు. సోనియాగాంధీ అనధికార కాంగ్రెస్ అధినేత్రి అనే విషయం లోక విధితము. అలాగే రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీకి మకుటం లేని మహారాజు అనే విషయం కూడా జగద్విితం. దేశంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవాన్ని సాధించడానికి కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తున్న విషయం మనం చూస్తున్నాం. ఇది ప్రతి పార్టీ చేయాల్సిన పనే. కానీ కాంగ్రెస్ చేస్తున్నది ఏమిటి. మాటలకు చేతలకు పొంతన కనిపించక జనం తికమక పడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ సమావేశంలో లేదా కార్యక్రమాల్లో అధ్యక్షుడికే ప్రాధాన్యత ఉంటుంది.కానీ మొన్న జరిగిన ఈ సమావేశంలో శ్రీ మల్లికార్జున ఖర్గే కేవలం ఒక ఉత్సవ విగ్రహంగా కనిపించడం పరిశీలకులకు రాజకీయ విశ్లేషకులకు నచ్చలేదు. సోనియాగాంధీ రాహుల్ గాంధీ లతో పాటు శ్రీమతి అంబికా సోని సోఫాల్లో కూర్చోవడం, మల్లికార్జున ఖర్గే పక్కన విడిగా ఒక కుర్చీలో కూర్చోవడం అధ్యక్ష స్థానాన్ని, ఆ స్థానంలో ఉన్న వ్యక్తిని కించపరచినట్టుగా స్పష్టంగా కనిపించింది.పోనీ ఆ సమావేశంలో కార్యక్రమ నిర్వహణ అధ్యక్షుడితో చేయించారా అంటే దానికి జవాబు లేదు.రాహుల్ గాంధీ ప్రతిపక్ష నాయకుడు అయినప్పటికీ, పార్టీ కార్యక్రమాల్లో అతని స్థానం అధ్యక్షుని తర్వాతే. ఈ సమావేశంలో ప్రారంభోపన్యాసము ప్రధానోపాన్యాసము పార్టీ అధ్యక్షుడు చేయాల్సి ఉంటుంది. కానీ, రాహుల్ గాంధీ ప్రధానోపాన్యాసం చేయడం, శ్రీ ఖర్గే అలాగే మౌనంగా కూర్చోవడం ఎవరికీ నచ్చలేదు.

**ఈ సమావేశం తో కాంగ్రెస్ ఇవ్వాలనుకున్న సందేశం ఏమిటి?**

1947 సంవత్సరంలో భారత దేశము స్వాతంత్ర్యం పొందిన తరువాత కాంగ్రెస్ పార్టీ పగ్గాలు, అధికార పగ్గాలు నెహ్రూ గాంధీల చేతుల్లో మాత్రమే పదిలంగా ఉంటాయా? అనేది జవాబు లేని ప్రశ్న.

దివంగత జవహర్లాల్ నెహ్రూ తర్వాత దేశం మొత్తం అతని వారసులు మాత్రమే పాలించాలనే ధోరణి కాంగ్రెస్ లో ప్రబలిపోయింది.

అధికారం నీడలో సేద తీరాలనుకునే వ్యక్తులు శక్తులు నెహ్రూ గాంధీ కుటుంబాల వందిమాగదులుగా మారిపోయారు.కాంగ్రెస్ లో ఇంతకంటే ఎక్కువ ఆశించడం సాధ్యం కాదు.కాంగ్రెస్ పార్టీ పగ్గాలైనా, అధికార పగ్గాలైనా కేవలం గాంధీ కుటుంబ వారసులకు మాత్రమే దఖలు పడుతుందని కాంగ్రెస్ కార్యకర్తలు అందరికి తెలుసు.నెహ్రూ తరువాత కొద్ది కాలం సమర్థడైన ప్రధానిగా పేరు తెచ్చుకున్న దివంగత లాల్ బహుదూర్ శాస్త్రికి దక్కుతున్న గౌరవం ఎంతో మనం చూస్తున్నాం. అలాగే దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు, ఆర్థిక లోటుతో దేశం సతమతమవుతున్నప్పుడు, సరలీకరణ విధానాలను ప్రవేశపెట్టిన దివంగత పి.వి నరసింహారావు గారికి దక్కిన దక్కుతున్న గౌరవం ఏ పాటిదో లోకం చూసింది. అంతెందుకు, గాంధీ యేతర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కొద్ది కాలం పని చేసిన దివంగత సీతారాం కేసరికి గాంధీల కుటుంబం, పార్టీ ఇచ్చిన గౌరవం ఏ పార్టీతో చరిత్రలో కనిపిస్తున్న సాక్ష్యం స్పష్టంగా మాట్లాడుతుంది.

- ఇప్పటికైనా గాంధీల కుటుంబం తప్ప మిగతా నాయకులకు అసలైన ప్రాధాన్యత దక్కుతుందా!

పోయిన సంవత్సరం 2024లో మోడీ నాయకత్వంలోని బిజెపి ఎన్డీఏ కూటమికి పార్లమెంటులో తక్కువ సీట్లు లభించాయి. కానీ తరువాత వరుసగా జరిగిన, జరుగుతున్న అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఎదురుదెబ్బలు తాకుతూనే ఉన్నాయి. పార్టీని ఏ దిశలో నడపాలో తెలియక కాంగ్రెస్ మేధావి వర్గము, గాంధీల కుటుంబము మల్ల గుల్లాలు పడుతున్నది. నాయకత్వం, కార్యకర్తలు సరైన రీతిలో పనిచేసినప్పుడే ప్రజల్లో ఏ పార్టీకైనా ప్రాధాన్యత లభిస్తుంది.ఇక్కడే కాంగ్రెస్ పప్పులో కాలు, తప్పులో కాలు వేసి తడబడుతూ నాట్యమాడుతున్నది.నినాదాలతో ప్రజలను ఆకర్షించాలనుకుటున్నది.దేశంలో కాంగ్రెస్ కోల్పోయిన స్థానాన్ని దక్కించుకోవాలని కాలం చెల్లిన కార్యక్రమాలను ఆచరిస్తున్నది. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కొత్తగా విడుదల చేసిన జై బాపు జై భీం జై సంవిధాన్ అనే నినాదం పాత జ్ఞాపకాలను తట్టి లేపుతున్నది.

- అంబేద్కర్ ఇప్పుడు కాంగ్రెస్ కు ఆశా కిరణంగా కనిపిస్తున్నాడు

కాంగ్రెస్ మొదటి నుండి కేవలం ఓట్ల రాజకీయాలు మాత్రమే చేస్తూ రావడమే ఈ దుస్థితికి కారణం.ముస్లింలు దళితులు క్రైస్తవులు, అణగారిన వర్గాలు తమ ఓటు బ్యాంకు అని గర్వంగా బతికిన కాంగ్రెస్ ఆ కాలం చెల్లిన కార్యాచరణతో చితికిలబడింది.

- కాంగ్రెస్ సెక్యులర్ విధానాన్ని కాపీ కొట్టిన ప్రాంతీయ పార్టీలు అసలు సవాల్

దేశంలో కాంగ్రెస్ జైత్రయాత్రను మొట్టమొదటిగా అడ్డుకున్నది పంజాబ్ రాష్ట్రం. పంజాబ్ లో అకాలీదళ్, తమిళనాడులో ప్రాంతీయ ద్రవిడ వాదం, బీహార్ లో సోషలిస్టు వాదం, యూపీలో కూడా సోషలిస్టు బీసీ వాదం కాంగ్రెస్ అశ్వమేధ యాగాన్ని అడ్డుకున్నది.అదేవిధంగా కర్ణాటక ఆంధ్ర ప్రదేశ్ లలో కూడా ప్రాంతీయ పార్టీల ఆవిర్భావం కాంగ్రెస్ జాతీయ రూపాన్ని ముక్క చెక్కలు చేసింది.చివరికి పశ్చిమ బెంగాల్ లో కూడా కాంగ్రెస్ అశ్వ మీద గుర్రం ఆగిపోయింది.

- కాలం చెల్లిన,గందరగోళాన్ని సృష్టించిన సెక్యులర్ కార్యాచరణ రాజకీయాలను భ్రష్టు పట్టించింది

అయినా కాంగ్రెస్ అదే మూస ధోరణితో ఇప్పుడు మళ్లీ పాత చింతకాయ పచ్చడిని వడ్డిస్తున్నది.అంబేద్కర్ బతికున్న కాలంలో ఆ ప్రపంచ మేధావిని ముప్పు తిప్పలు పెట్టిన కాంగ్రెస్ మళ్ళీ భుజాలకి ఎత్తుకొని ఓట్లు సాధించాలనుకుంటున్నది.నెహ్రూ బతికున్న కాలంలో సర్దార్ పటేల్ ను నిర్లక్ష్యం చేసిన నెహ్రూ కాంగ్రెస్ మళ్లీ ఇప్పుడు మావాడు అంటున్నది.నెహ్రూకు పటేల్ కు అప్పుడు సత్సంబంధాలు ఉండేవని ఆ చేదు సంబంధాలకు రంగులు పూస్తున్నది.మహాత్మా గాంధీ మా వాడు అని, బిజెపి పార్టీ గాంధీ చరకాను, కళ్లద్దాలను ఎత్తుకుపోయిందని కాంగ్రెస్ ఇప్పుడు రోధిస్తున్నది. అంబేద్కర్ బతికున్నప్పుడు పార్లమెంటులో అడుగు పెట్టనివ్వకూడదని కుట్రలు చేసిన కాంగ్రెస్ చరిత్ర దాచిన దాగని సత్యం.అనేక విషయాల్లో మహాత్మా గాంధీ విధానాలను ఆలోచనలను వ్యతిరేకించినటువంటి అంబేద్కర్ ను నిరాదరణకు గురిచేసి అవమానించిన విషయము ప్రతి భారతీయునికి తెలుసు. మనదేశ ప్రజాస్వామ్యవాదులు, అన్ని రకాల సిద్ధాంతాలను ఆచరించేవారు అంబేద్కర్ కు ఎప్పుడూ గౌరవనీయమైన స్థానాన్ని ఇస్తారు.ఇంతకాలం దేశాన్ని పాలించిన కాంగ్రెస్ అకస్మాత్తుగా అంబేద్కర్ ను ఒక ప్లకార్డు లాగా ప్రదర్శించడం ఆశ్చర్యం గొలిపే అంశం.

**అంబేద్కర్ ఒక వ్యక్తి కాదు, మహాశక్తి**

ఆ శక్తిని మళ్లీ మభ్యపెట్టి, అంబేద్కర్ వాదుల, దళితుల, అణగారిన వర్గాల ఓట్లతో అధికార వైభోగం అనుభవించడానికి గాంధీలు చేస్తున్న ప్రయత్నం పట్ల అందరూ అనుమానంతో చూస్తున్నారు.మొన్న అహ్మదాబాద్ సబర్మతి ఆశ్రమంలో జరిగిన కాంగ్రెస్ ప్రెస్ మీట్ లో మల్లికార్జున ఖర్గే కు దక్కిన గౌరవం జై భీం కు దక్కిన గౌరవం ఏపాటిదో స్పష్టంగా కనిపించింది.దళితుల అణగారిన వర్గాల ప్రతినిధిగా కాంగ్రెస్ ప్రదర్శిస్తున్న మల్లికార్జున ఖర్గే స్వయంగా దళితుడు, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు.లోకం చూస్తుండగా ప్రాధాన్యత లేకుండా, గౌరవం లేకుండా జై భీమ్ వారసుడు ఖర్గే ను నిర్లక్ష్యం చేసిన గాంధీలు సామాన్య దళితులకు అణగారిన వర్గాలకు ఏ పార్టీ గౌరవం ఇస్తారో స్పష్టమైనట్టుగా విశ్లేషకుల అభిప్రాయం.కాంగ్రెస్ నాయకత్వం గాంధీల కుటుంబం అవతల ఎవరికైనా అందరిని ద్రాక్ష పండ్లు మాత్రమే. తీయని అందని ద్రాక్ష పళ్ళు అందినప్పుడు నోటిలో నీళ్లు ఊరుతాయి.అంబేద్కర్ వాదులకు అణగారిన వర్గాలకు కాంగ్రెస్ లో గౌరవం కేవలం నోటి ఊట మాత్రమే.ఆదిలోనే హంస పాదం లాగా కాంగ్రెస్ పార్టీ మళ్లీ సెల్ఫ్ గోల్ చేసుకున్నది.

ఆడంబరంగా విడుదల చేసిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే ఈ కొత్త నినాదం కాంగ్రెస్ గందరగోళ అంతరంగాన్ని పట్టి చూపుతున్నది.కాంగ్రెస్ పార్టీ గాంధీలకు తప్ప ఇతర నాయకుల ఆదేశాలకు కట్టుబడుతుందా ?.. గాంధీ కుటుంబం అవతల వ్యక్తి నాయకత్వాన్ని అంగీకరిస్తుందా అనేది జవాబు లేని ప్రశ్న.ఇండియా అంటే ఇందిరా అని ప్రకటింపజేసుకున్న కాంగ్రెస్, ఎప్పుడు గాంధీ కుటుంబం చేతి దాటి బయటకు పోదు.జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే నినాదం కేవలం మాటలకు పరిమితమైతే కాంగ్రెస్ ప్రయత్నం వృధా పోవడం ఖాయం.బ్రిటిష్ కాలం నాటి విభజన రాజకీయాలను ఆచరిస్తున్న కాంగ్రెస్ ఎప్పుడూ ఈ దేశ అంతరాత్మను అర్థం చేసుకోలేకపోయింది.ఈ రాజకీయ శూన్యతలో ఒక శక్తిగా ఎదిగిన బిజెపిని ఎలా నిలువరించాలో తెలియక కాంగ్రెస్ ఆందోళనకు గురవుతున్నట్టుగా కనిపిస్తున్నది.కాంగ్రెస్ ను ఒక అంబేద్కర్, ఒక సర్దార్ పటేల్, ఒక మహాత్మా గాంధీ కాపాడలేరు. కాంగ్రెస్ నిజమైన పనితీరు తో ప్రజా విశ్వాసాన్ని పొందినప్పుడే అది సాధ్యం. భారతీయ ఆత్మను, సంస్కృతిని, నాగరికతను, చరిత్రను కించపరిచే కాంగ్రెస్ మెల్లమెల్లగా భారతీయ ఆలోచనలకు ఆచరణకు దూరంగా జరిగింది. ఈ నినాదాలు కాంగ్రెస్ ను కాపాడలేవు.

జై బాపు జై భీం నినాదం వికటించి, కాంగ్రెస్ మరింత అగాదంలోకి జారుతుందా, లేచి నిలబడుతుందా అనే సంశయానికి కాలమే జవాబు చెప్పాలి.

ప్రజలు మర మనుషులు కాదు. నినాదాలకు లొంగి జీవితాలను బలిపెట్టడానికి దేశాన్ని బలిపెట్టడానికి మనుషులు బుర్ర లేని వాళ్ళు కాదు.

జై బాపు జై భీం నినాదం కాంగ్రెస్ కు ఒక ఊతం లాగా మారుతుందా? ఉన్న విలువ పోగోడుతుందా రాబోయే కాలం చెబుతుంది.

మనం ఇళ్లల్లో సరదాగా మాట్లాడుకునే ఓం భీమ్ క్రీమ్ తుస్... అనే ఉత్తుత్తి మంత్రం లాగా, ఈ జై బాపు జై భీమ్ నినాదం కాంగ్రెస్ కు ప్రసాదంగా మారుతుందా ప్రహసనం అవుతుందా భవిష్యత్తు తెరపై చూడాల్సిందే.

## ఓసిపి-2 ఉపతల గనిలో పర్యటించిన సింగరేణి ఫారెస్ట్రీ అడ్వైజర్

**కరపత్రం రామగిరి ప్రతినిధి ఏప్రిల్ 10**

రామగుండం-3 ఏరియాలోని ఓసిపి-2 ఉపరితల గనిని గురువారం సింగరేణి ఫారెస్ట్రీ అడ్వైజర్ ఎం.సి. ఫర్గెయిన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఓసిపి-2 ఉపరితల గని పరిధిలోని ఓ.బి. డంపు పై ఉన్న 65 హెక్టార్ల భూమిని ప్రభుత్వ అటవీ శాఖకు అప్పగించడానికి కావలసిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఉపరితల గని ఆవరణలో ప్రతిపాదిత నీటి తొట్టిలను ఏర్పాటుచేసే స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు వారికి వివరాలు తెలియజేశారు.వారితోపాటు డీ.ఎఫ్.ఓ. శివయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్ సి.హెచ్.వెంకటరమణ, ఎస్టేట్స్ విభాగాధిపతి కె.ఐలయ్య, సర్వే విభాగాధిపతి డి.జనార్ధన రెడ్డి, ఎఫ్.ఆర్.ఓ. రమేష్ తోపాటు ఇతర అధికారులు ఉన్నారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి..

**కరపత్రం శంకరపట్నం ఏప్రిల్ 10**

తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం,శంకరపట్నం మండల కేంద్రంలోని మాధవ సాయి గార్డెన్స్ లో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు గురువారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పంపిణీ చేశారు.

మండలానికి చెందిన 50 మందికి సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన 11,56,500 రూపాయల విలువ గల చెక్కులతోపాటు 132 మందికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను కూడా లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. వివిధ పథకాల ద్వారా ప్రభుత్వం అందించే సహాయాలతో లబ్ధిపొందాలన్నారు. ఈ కార్యక్రమంలో శంకరపట్నం మండల తహసీల్దార్ బత్తుల భాస్కర్, ఎంపీడీవో గోల్కొండ కృష్ణప్రసాద్, టిపీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కె.పద్మ, కొత్తగట్టు దేవస్థానం చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపెల్లి తిరుపతి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అజయ్, కేశవపట్నం గ్రామశాఖ అధ్యక్షుడు సదానందంతోపాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

ఆకుల రంజిత్, కరపత్రం ప్రతినిధి

- రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి రంగులు అద్దాలి
- ప్రభుత్వం ప్రతి గ్రామంలో అధికారికంగా అంబేద్కర్ జయంతి నిర్వహించాలి

అంబేద్కర్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని కోరుతు జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని అంబేద్కర్ యువజన సంఘ నాయకులు గురువారం ఇబ్రహీంపట్నం మండల ఎంపీడీవో చంద్రశేఖర్ ను కలిసి ఏప్రిల్ 14న రాబోవు అంబేద్కర్ జయంతి ఉత్సవాలను అధికారికంగా ఘనంగా నిర్వహించాలని వినతిపత్రం అందజేశారు.ప్రతిగ్రామంలో ఉత్సవాలను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించేలా



గ్రామఅధికారులకు ఉత్తర్వులుజారీచేయాలని కోరారు. ప్రతిగ్రామంలో గల అంబేద్కర్ విగ్రహాలకు కలర్ వేయించి,జయంతిరోజున జరిగే ఖర్చులు గ్రామసంఘాలద్వారా కాకుండా గ్రామపంచాయతీఆధ్వర్యంలో నిర్వహించే విధంగాచూడాలని ఎంపీడీవో వినతి పత్రం సమర్పించారు.ఎంపిడిఓ సానుకూలంగా స్పందించి మండలంలోని అన్నిగ్రామాలలో అవసరమైన విగ్రహాలకు కలర్లువేయించి అధికారికంగానే అంబేద్కర్ జయంతిని ఘనంగానిర్వహించేలా అధికారులకు ఆదేశాలు జారీచేస్తానని హామీఇచ్చారు.ఈకార్యక్రమంలో కార్యక్రమంలో మండలఅధ్యక్షుడు శేఖర్ రుద్ర, ప్రధానకార్యదర్శి ఆనంద్,మాలసంఘం మండలఅధ్యక్షులు కారంఇంద్రయ్య,ఉపాధ్యక్షుడు రవి, జాయింట్ సెక్రెటరీ వినోద్,దశరథం నారాయణ,అజిత్,నగేష్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకే పాదయాత్ర ...

- ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ..

**కరపత్రం శంకరపట్నం ఏప్రిల్ 10**

రాజ్యాంగ పరిరక్షణకే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సవిధాన్ పాదయాత్రలు నిర్వహించడం జరుగుతుందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండలంలోని అంబాల పూర్, ఇప్పలపల్లె, కరీంపేట్, గ్రామాలలో జై బాపు జై భీమ్ జై సవిధాన్ పాదయాత్రలో పాల్గొని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చేందుకు దేశ కరెన్సీ పై ముద్రించిన గాంధీ ఫోటోను తొలగించేందుకు ప్రయత్నిస్తుందని బిజెపి కుట్రల నుండి వాటిని కాపాడు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన అన్నారు స్వతంత్ర ఉద్యమాన్ని నిర్వహించి దేశానికి స్వాతంత్రం తెచ్చిన గాంధీ ప్రపంచంలోనే అత్యంత ఉన్నతమైన రాజ్యాంగాన్ని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసినారని స్వతంత్రం వచ్చి 70 సంవత్సరాల గడుస్తున్న ప్రపంచ దేశాలు మన రాజ్యాంగాన్ని గౌరవిస్తారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్ టి పి సి సి సభ్యులు మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, బీసీ సెల్ అధ్యక్షుడు పవన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొజ్జ చంద్రమౌళి, యూత్ అధ్యక్షుడు ఆడెపు అజయ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, యువజన నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎంపీడీవో



**కరపత్రం ప్రతినిధి ఇల్లందకుంట ఏప్రిల్ 10**
ఇల్లంతకుంట మండలం రాచపల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ కింద మంజూరైన ఐదు లక్షల సిసి రోడ్ ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండలం ఎంపీడీవో రాచపల్లి గ్రామ కార్యదర్శి ఇల్లంతకుంట దేవస్థాన ధర్మకర్త రాచపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మూడెత్తుల మల్లేశం అరెల్లి మోహన్ ఎండి లాల్ మహ్మద్ మోత్కూర్ గణేష్ బెల్లం ఐలయ్య యాదవ్ బెల్లం ఓదెలు తదితరులు పాల్గొన్నారు ఈ యొక్క నిధులు మంజూరు చేసినందుకు కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము

## అనారోగ్యంతో మరణించిన మహిళ కుటుంబానికి వీహెచ్ఆర్ ఫౌండేషన్ భరోసా



**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిది**
రామగుండం నియోజకవర్గం స్థానిక లెనిన్ నగర్ లో నివాసం ఉంటూ కులవృత్తితో కుటుంబాన్ని పోషిస్తూ వస్తున్న ఓరుగంటి రాజమ్మ అనే మహిళ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. పెద్దదిక్కును కోల్పోయిన మృతురాలి కుమార్తెలు, కుమారుల, దయనీయ పరిస్థితిని చూసి డివిజన్లోని స్థానికులు, వీహెచ్ఆర్ ఫౌండేషన్కు సమాచారాన్ని అందించారు, వెంటనే స్పందించిన పౌండేషన్ ఫౌండర్ వ్యాల్ల హరిష్ రెడ్డి మృతురాలి పెద్దకర్మ కార్యక్రమానికి 50 కిలోల బియ్యాన్ని ఫౌండేషన్ ద్వారా అందించాలని సూచించారు, వారి ఆదేశానుసారం వీహెచ్ఆర్ ఫౌండేషన్ సభ్యులు గురువారం మృతురాలి కుటుంబ సభ్యులకు బియ్యాన్ని అందించి వారిని పరామర్శించారు.

## నడవడానికి ఇబ్బంది పడుతున్న వ్యక్తికి వీల్ చైర్ అందించిన ఆలయ ఫౌండేషన్



**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట ఏప్రిల్ 10**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ పరిదిలో దర్మారం ప్రాంతానికి చెందిన శనిగరపు రాజయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంచానికి పరిమితమై నడవడానికి కూడా కష్టం గా వుండి ఆలయఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ నేత ను సంప్రదించగా ఆలయఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఎఎస్ అధికారి చొరవతో అతనికి వీల్ చైర్ ను అందించడం జరిగింది విద్యా వైద్యం ఉపాధి మా లక్ష్యం గా గతా పది సంవత్సరాలుగా ఉమ్మడి కరీంనగర్ వరంగల్ ఆదిలాబాద్ జిల్లాలో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాము మధ్యప్రదేశ్ రాష్ట్రంలో వుండి జన్మభూమి పై మమకారంతో సేవ చేయడం చాలా సంతోష కరమైన విషయం కాలు కోల్పోయి న వికలాంగుల కు జైపూర్ ఫుట్ ను అందించడం తలసేమియా వ్యాధి చిన్నారుల కోసం రక్తదాన శిబిరాలు గ్రామీణ ప్రాంతాలు ఏజెన్సీ ప్రాంతాలలో మెగా వైద్యశిబిరాల తో పాటు కంటి చూపు లేని వారికోసం ఉచితంగా శస్త్రచికిత్స లు చేయడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ రెండవ కార్పోరేటర్ మారెపల్లి బుక్షపతి తదితరులు పాల్గొన్నారు

## కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల విధుల బహిష్కరణ

**కరపత్రం రామగిరి ప్రతినిధి, ఏప్రిల్ 09.**


జేఎన్టీయూ-మంథని కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు విధులు బహిష్కరించి ఆందోళన చేపట్టారు. బుధవారం నాడు స్టేట్ అసోసియేషన్ ఫర్ కాంట్రాక్టు టీచర్స్ పిలుపు మేరకు హైయర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ వద్ద సమస్యలు విన్నవించనికి మరియు జీ ఓ 21 కు వ్యతిరకంగా శాంతియుత నిరసన చేపట్టడానికి వెళ్లిన రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాలకు చెందిన కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల అక్రమ అరెస్ట్,ప్రత్యేకంగా మహిళా కాంట్రాక్టు అధ్యాపకుల పట్ల పోలీసుల ప్రవర్తించిన తీరును వ్యతిరేకిస్తూ రాష్ట్ర అసోసియేషన్ విద్యాసంస్థలు బందుకు పిలుపును ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు మిగతా విశ్వవిద్యాలాలతో పాటుగా జేఎన్టీయూ హెచ్ అనుబంధ కాలేజీ అయిన జేఎన్టీయూ మంథని కాలేజీకి చెందిన సహాయ ఆచార్యులు బంద్ లో పాల్గొనడం జరిగింది.

# భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మన అందరిపై ఉంది

**- జమ్మికుంట మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వీరంనేని పరశురాం రావు**

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట ఏప్రిల్ 10**
ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున కర్గే తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ వోడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ భారత రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర గురువారం రోజున జమ్మికుంట మండలంలోని అంకుషాపూర్ మడిపల్లి గ్రామాలలో జరుగగా అంకుషాపూర్, మడిపల్లి గ్రామాల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కడిపికొండ తిరుపతిరెడ్డి ఐలోని సాంబశివరెడ్డి ల అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పుల్లూరి స్వప్న సదానందం హాజరయ్యారు ఈ సందర్భంగా జమ్మికుంట మండల



కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వీరంనేని పరుశురామ్ రావు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగాన్ని అవమానపరిచేలా సాక్షాత్తు భారత పార్లమెంట్ లో కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా మాట్లాడం చాలా బాధాకరమని భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉన్నదని భావితరాలకు రాజ్యాంగ ఫలాలు అందించే ఏకైక పార్టీ కాంగ్రెస్ నని కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారం చేపట్టిన పది సంవత్సరాల నుండి భారతదేశంలోని బిజెపి పాలిత రాష్ట్రాలలో దళిత గిరిజనులపై విపరీతమైన అనేక దాడులు జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గూడెపు సారంగపాణి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి పింగిలి రాకేష్ జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గెటి సదానందం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మిల్కురి తిరుపతిరెడ్డి యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శిలు పర్లపెల్లి నాగరాజు, చెన్నవేన రమేష్ యువజన కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గం కార్యదర్శి ఇజ్జిగిరి శ్రీకాంత్ యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షుడు బుడిగె శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎగ్గెటి కుమారస్వామి వాసాల రామస్వామి అంబాల రాజు మ్యాకమల్ల అశోక్ మాసాడి కిషన్ రావు వడ్లూరి రాములు జన్నె రమేష్ మంగ అశోక్ పల్లకొండ అశోక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఈదురు గాలులతో నేలకొరిగిన మక్కజొన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట ఏప్రిల్ 10**
తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెల్పూరి రాము. గురువారం రోజున ఇల్లంతకుంట మండలం శ్రీరాములపల్లి గ్రామంలో ఈదురు గాలులతో నేలకొరిగిన మక్కజొన్న పంటలను పరిశీలించి అనంతరం తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెల్పూరి రాము. మాట్లాడుతూ శ్రీరాముల పల్లి గ్రామంలో సోమవారం సాయంత్రం విపరీతమైన ఈదురు గాలుల విచ్చడం వల్ల సుమారు 150 ఎకరాల వరకు మక్కజొన్న పంట నేలకొరిగింది. యాసంగి పంట వేసుకున్న మక్కజొన్న పిసు దశ వచ్చేసరికి మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్టు ఈదురుగాలుల వల్ల మక్కజొన్న పంట నేలకొరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వ్యవసాయ శాఖ ద్వారా సమాచారం తెలుసుకొని నెలకొరిగిన మొక్కజొన్న పంటలను వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపోయిన రైతులకి ప్రభుత్వం నుండి ఎకరానికి 50 వేల రూపాయల





నష్టపరిహారం ఇప్పించాలని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఈదురు గాలులతో వేల ఎకరాల పంట పొలాలు నష్టపోవడం వలన రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని రాష్ట్ర ప్రభుత్వం అనావృష్టి వలన నష్టపోయిన పంట పొలాలకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమమే ధ్యేయంగా చెప్పుకుంటూ అనేక హామీలు ఇస్తున్నారని కానీ ఆచరణలో రైతును ఆదుకునే పరిస్థితి లేదన్నారు ప్రతి సంవత్సరం బడ్జెట్లో అకాల వర్షాలకు నష్టపోయిన పంట పొలాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే ఫసల్ బీమా చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల పంట పొలాలు నష్టపోయిన రైతులందరి తో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కమిటీ సభ్యులు గ్యారంపల్లి సంతోష్,రైతులు శ్రీకాంత్, శంకర్రావు, రమేష్, పాల్గొన్నారు.

# అగ్రికల్చర్ విద్యార్థులకు భాగస్వామ్య గ్రామీణ అంచనాపై అవగాహన

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట ఏప్రిల్ 10**
జమ్మికుంట మోత్కులగూడెం గ్రామంలో ఎస్ఆర్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ విద్యార్థులు గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో పార్టిసిపేటరీ రూరల్ అప్రైజల్ (పిఆర్ఏ) గ్రామీణ విశ్లేషణాత్మక తులనం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం నుండి విస్తరణ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ మహేష్ అశోక్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.పిఆర్ఏ లో విద్యార్థులు సోషల్ మ్యాపింగ్ వెన్ రేఖ చిత్రాలు వంటి వివిధ భాగస్వామ్య పద్ధతులను ఉపయోగించి స్థానిక సంఘంతో సమావేశమయ్యారు. ఈ పద్ధతులు సామాజిక, ఆర్థిక పరిస్థితులు, వనరుల పంపిణీ, సమాజ గతిశీలతను అర్థం చేసుకోవడంలో సాయపడుతుంది అన్నారు. విద్యార్థుల ప్రయత్నాలు ఈ ప్రాంతంలో స్థిరమైన





వ్యవసాయాభివృద్ధికి కీలక సమస్యలను, అవకాశాలను గుర్తించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ సందర్భంగా అగ్రికల్చర్ విద్యార్థులు మూడు నెలలుగా గ్రామంలో క్షేత్రస్థాయిలో పరిశీలించిన అంశాలను ప్రదర్శించి రైతులకు, ప్రజలకు వివరించారు. డీన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ భూపాలరాజ్, రావెప్ కో-ఆర్డినేటర్ శ్రీకర్ రెడ్డి, శాస్రవేత్త డా,,మహేష్, కేవీకే రావెప్ కో-ఆర్డినేటర్ విష్ణువర్ధన్, అశోక్ మార్గదర్శకత్వంతో విద్యార్థులు సాయి వెన్నెల, కీర్తన, అభినయ, వందన, విశేష ప్రీతి, అనూష, మేఘన, అభినయ, దక్షిత, సాయి ప్రసన్న, హరిణి, హారిక, హర్షిత, శృతి, వర్షిత, నిషా, సద్విత, మల్లీశ్వరి తదితరులు మరియు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## రామగిరి మండలంలో బిజెపి పార్టీ క్రియాశీల సభ్యుల సమావేశం

**కరపత్రం రామగిరి ప్రతినిధి, ఏప్రిల్ 09.**
రామగిరి మండలంలో మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ అధ్యక్షతన బిజెపి పార్టీ క్రియాశీల,ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కొండు లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ బలోపేతం చేయడానికి రాష్ట్ర కమిటీ సూచనల మేరకు మండలంలోని ముఖ్య కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.తెలంగాణలో రాబోయేది తెలంగాణ ప్రభుత్వమని ఇతర పార్టీలు ఎన్ని ప్రలోభాలకు గురి చేసిన భయపడద్దని కార్యకర్తలందరికీ బిజెపి పార్టీ అండగా ఉంటుందని కార్యకర్తల్లో ధైర్యం నింపారు.ఎవరైతే పార్టీ కోసం కష్టపడతారు రేపటి రోజున వాళ్లకు తగిన గుర్తింపు లభిస్తుందని ప్రతి ఒక్క కార్యకర్త ప్రతి గ్రామ గ్రామాన బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న పథకాల గురించి,పార్టీ చేస్తున్న దేశాభివృద్ధి గురించి ప్రచారం చేయాలని



కష్టపడ్డ ప్రతి కార్యకర్తను గుర్తించడమే మా లక్ష్యం అని కార్యకర్తల్లో జోష్ నింపారు.త్వరలో రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రతి బీజేపీ కార్యకర్త వార్డు మెంబర్ మొదలుకొని జడ్పిటిసి స్థాయి వరకు పోటీ చేయాలనీ,పోటీ చేసిన వారిని గెలిపించడమే బిజెపి పార్టీ ముందున్న మొదటి లక్ష్యమని కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ తోట్ల రాజు,మహిళా నాయకురాలు రొడ్డ వరలక్ష్మి,బిజెపి నాయకులు కొత్త కమలాకర్,కృష్ణ,ఇరుగురాళ్ల సంపత్, చిదురాల శివ,కందుల మహేష్,నాంసాని మహేష్, బత్తిని శివకుమార్,రంజిత్ కుమార్,గసిరెడ్డి నాగరాజు,ముక్కెర మణికంత,కలికోట రమణ చారి,మైదం సందీప్ తదితరులు పాల్గొన్నారు.